తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
హైదరాబాద్ - రంగారెడ్డి
మేడ్చల్ మల్కాజిగిరి వికారాబాద్
పేజీలు : 08
గురువారం
21 మార్చి 2024




# టౌన్‌ప్లానింగ్‌లో... తిమింగళాలు!!

## ఔట్సోర్సింగ్ ఉద్యోగా లేక చైన్ మేన్‌నా..?

### తూతూ మంత్రంగా కూల్చివేతలు చేస్తూ మమ అనిపించుకుంటున్న ఎస్టిఎఫ్ బృందం

- జోనల్ అధికారిని నమ్మిస్తున్న కిందిస్థాయి సిబ్బంది
- చిన్న బొక్కకొట్టి.. అక్రమ నిర్మాణం కూల్చేనట్టే షో
- టీఎస్ బిపాస్ రూల్స్ ఎక్కడ వర్తించవా..?

**కూకట్‌పల్లి, మార్చి 20 (జనంసాక్షి) :** **ఈ సెక్షన్ అధికారి రూటే వేరు** ఈ అధికారి వెనకాల అవుట్సోర్సింగ్ ఉద్యోగి రమేష్ ఉంటే చాలు ఈ సెక్షన్ అధికారి వెనకాల ఔట్ సోర్సింగ్ ఉద్యోగి ఉంటే చాలు అక్రమ నిర్మాణాలను వేటాడొచ్చు ఈ ఔట్సోర్సింగ్ ఉద్యోగి ఉద్యోగం ఒకటి చేసే పని ఇంకొకటి ఈ ఔట్సోర్సింగ్ ఉద్యోగి సిస్టమ్ ఆపరేటర్ కానీ ఈయన చేసే ఉద్యోగం ఇంకొకటి ఈయన టార్గెట్ అక్రమ నిర్మాణాల వైపు కన్ను మళ్ళింది. అదే అదనుగా సెక్షన్ అధికారి వెనకాల పరిగెత్తడం మొదలెట్టాడు. మరి ఈ అవుట్సోర్సింగ్ ఉద్యోగి అక్రమ నిర్మాణాల వైపు పరిగెడుతుంటే ఈయన చేసే కంప్యూటర్ ఆపరేటింగ్ మరి ఎవరికి ఇచ్చాడు, తన చేసే విధుల్లో వేరొకరిని ఉంచి ఈయన సెక్షన్ అధికారి వెనకాల తిరగడం మొదలెట్టాడా లేక ఈయనే విధుల్లో కొనసాగుతున్నాడా వీరిద్దరిపై జోనల్ అధికారి దృష్టి సారించాలని స్థానికులు కోరుకుంటున్నారు.



ఇప్పటివరకు ఎన్ని అక్రమ నిర్మాణాలు గుర్తించారు? ఎన్ని అక్రమ నిర్మాణాలపై యూసీ నెంబర్ బుక్ చేశారో, ఎన్ని నిర్మాణాలపై చర్యలు తీసుకున్నారో ఎలాంటి సమాచారం లేదు. ప్రభుత్వం ఏదైనా కానీ మేము మాత్రం ఇలానే పని చేస్తాం అంటున్నట్టు ఉంది. అధికారుల తీరు చేస్తే చెప్పేవన్నీ శ్రీరంగనీతులు చేసేవన్నీ అక్రమపసులు.. ప్రవచించేది ధర్మపు విలువలు.. ఆదరించేది అరాచకపు చేష్టలన్న చందగా ఉంది ఇక్కడి టౌన్ ప్లానింగ్ పనీతిరు. ఎస్టీఎఫ్ బృందాలు సీన్‌లోకి దిగింది అంతే ఎంతటి అక్రమ నిర్మాణలు అయిన నేలమట్టం చేస్తారన్న భావన ప్రజల్లో ఉండేది. ఇప్పుడు మాత్రం అక్రమ నిర్మాణదారులు, బిల్డర్లు, ఎస్టీఎఫ్ అంటే “”ఓ ఎస్టిఎఫ్ హా” అంటూ లైట్ తీసుకొని ప్రశాంతంగా ఉంటున్నారు. ఎస్టీఎఫ్ వచ్చినా ఎం చేస్తారు చిన్న రంధ్రం కొట్టి అక్రమ బేరాలకు దిగి వాళ్లకి కావాల్సింది ముట్టచెబితే అక్కడే ఆపేసి మమ అనిపించుకొని వెళ్లిపోతారని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఇదిక్కడ ఉన్న ఎస్టిఎఫ్ పనితీరు...! ఆ తరువాత పూడ్చుకోవచ్చు అని రిలాక్స్‌గా ఉంటున్నారు. జోనల్ కమిషనర్ మారిన తరువాత చాలా రకాల మార్పులు జరిగాయి కానీ మూసాపేట, కూకట్‌పల్లి సర్కిళ్లలో టౌన్‌ప్లానింగ్‌లో మాత్రం ఎలాంటి మార్పు జరగలేదు. మేడం చెప్పిన నోడల్ అధికారులు ఎందుకు స్పందించడం లేదు. పర్మిషన్ ఇచ్చేది ఒకరు 2లో..

# రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ తుగ్లక్ పాలన

- 100 రోజుల పాలనలో అభివృద్ధి శూన్యం
- తాండూరులో 27న బారీబహిరంగ సభ
- జిల్లా మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ రాజుగౌడ్

**తాండూరు మార్చి 20(జనంసాక్షి) :** తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ తుగ్లక్ పాలన కొనసాగుతోందని జిల్లా మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ రాజుగౌడ్ పేర్కొన్నారు. బుధవారం తాండూరు పట్టణం మాజీ ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి నివాసంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాజుగౌడ్ మాట్లాడుతూ చేవేళ్లపార్లమేంట్ అభ్యర్థి బిసి ముద్దుబిడ్డ జ్ఞనేశ్వర్ నియమించడం కేసీఆర్, కేటీఆర్ కు కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా గెలుపించుకుంటామన్నారు. బిసి బిడ్డకు మద్దతుఇవ్వలన్నారు. తాండూరు లో లోపర్ పనికిరాని వ్యక్తులు రోహిత్ రెడ్డి పై ఆరోపనలు తగదన్నారు. రోహిత్ రెడ్డి పార్టీ మారుతున్నారని వచ్చే ఆరోపనలను ఖండించారు. రోహిత్ రెడ్డి పార్టీ మారే ప్రసక్తే లేదన్నారు. 27న తాండూరులో బహిరంగ సభ ఏర్పాటు చేస్తామన్నారు. పార్టీలు మారడం



సిగ్గు చేటని విమర్శించారు. పోయినవారికి పుట్టగతులు ఉండవన్నారు. కాంగ్రెస్ పార్టీ 100రోజు ల పాలనలో చేసిందేమిలేదన్నారు. బిఆర్ఎస్ 10ఎల్లపాలనలో నే అబివృద్ధి జరిగిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి న వేంటనే రైతులకు 2లో..

# ఎక్స్‌పైరీ పదార్థాలమ్మితే కఠిన చర్యలు

## కిరణాషాపులపై శంషాబాద్ ఎస్ఓటి పోలీసులు కొరడా



**శంషాబాద్, మార్చి 20 (జనంసాక్షి) :** శంషాబాద్ ఎయిర్పోర్ట్ పోలీస్ స్టేషన్ పరిధిలోని, శంషాబాద్ సాతాం రాయి పరిధిలో బుధవారం గడువు ముగిసి పోయిన ఆహార పదార్థాలను అమ్ముతున్నా కిరాణా షాపులలో వస్తువులను ఎస్ఓటి పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఓ వ్యక్తి తక్కువ ధరకే తినుబండరాలను విక్రయిస్తున్నారనే సమాచారం మేరకు పోలీసులు తనిఖీలు చేపట్టారు. సదరు వ్యక్తి గడువు ముగిసిన తినుబండారాలను తక్కువ ధరకు విక్రయిస్తున్నట్లు గుర్తించారు. నిందితున్ని అదుపులోకి తీసుకొని అతని వద్ద నుంచి పానీ పూరి పాపడ్ 104 ప్యాకెట్లు, వివిధ రకాల మసాల ప్యాకెట్ 72, ఆజ్వా ప్యాకెట్లు 67, బార్లీ దలియా 140 పాకెట్లు, నట్ మొగ్, 30 పాకెట్లు, ధనియా పౌడర్ 195 ప్యాకెట్లు, చింతపండు 17 కిలోలు, సుగంధపు ద్రవ్యాలు పలు రకాలు పలు ప్యాకెట్లు, మరి ఇతర వస్తువులు, సుమారు రూ.41,870 విలువైన ఆహార పదార్థాలను స్వాధీనం చేసుకున్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఎవరైనా గడువు తీరిన ఆహార పదార్థాలు అమ్మిత కఠిన చర్యలు తీసుకుంటామని శంషాబాద్ జోన్ ఎస్ఓటి పోలీసులు హెచ్చారించారు.

# ఎంతవరకు పనులయ్యాయి..?

**టిమ్స్‌ను పరిశీలన.. మౌలిక సదుపాయాలపై ఆరా**

**ఆరోగ్యశాఖ సెక్రెటరీ క్రిస్టినా చోంగ్తు, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతమ్ సందర్శన**

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మార్చి 20 (జనంసాక్షి)**

కుత్బుల్లాపూర్‌లో మెడికల్ కాలేజీ ఏర్పాటుకు అవసరమైన మౌలిక సదుపాయాల గురించి వైద్య ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ సెక్రెటరీ క్రిస్టినా చోంగ్తు సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. బుధవారం రోజున కలెక్టరేట్ విసి మీటింగ్ హాల్లో కుత్బుల్లాపూర్‌లో మెడికల్ కాలేజీ స్థాపనకు సంబంధించిన ఏర్పాట్లపై మేడ్చల్ మల్కాజిగిరి కలెక్టర్ గౌతమ్ తో సమావేశం నిర్వహించారు. మెడికల్ కాలేజీకి సంబంధించిన ప్రతిపాదనలు, అవసరమైన మౌలిక సదుపాయాల గురించి సంబంధిత అధికారులతో చర్చించడం జరిగింది. వైద్య కళాశాల, ఆరోగ్య సంరక్షణ, ఖచ్చితమైన ప్రణాళికలు రూపొందించి, ప్రతిపాదనలు పంపాలని వైద్య ఆరోగ్యశాఖ అధికారులను ఆదేశించారు. అనంతరం అల్వాల్‌లో నిర్మాణంలో ఉన్న టీమ్స్ హాస్పిటల్‌ను ఆరోగ్యశాఖ సెక్రెటరీ క్రిస్టినా చోంగ్తు మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతమ్‌తో కలసి బుధవారం పరిశీలించారు. నిర్మాణంలో ఉన్న భవనాన్ని కలియ తిరిగి నిర్మాణ పనులను తనిఖీ చేసారు. హాస్పటల్ నిర్మాణ





పనుల పురోగతిపై ఆరా తీస్తూ నిర్మాణ పనులు ఎంతవరకు పూర్తయ్యాయని, ఇంకా ఎన్ని పనులు పెండింగ్లో ఉన్నాయని, ఎప్పటి వరకు పనులు పూర్తైతాయని సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా పనుల వివరాలను సంబంధిత అధికారులు తెలియజేసారు. పెండింగ్ లో ఉన్న పనులను త్వరిత గతిన పూర్తి చేయాలని అధికారులను సెక్రటరీ ఆదేశించారు. ఈ పర్యటనలో డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ అధికారి డాక్టర్ వాణి, జిల్లా అదనపు కలెక్టర్ అభిషేక్ అగస్త్య సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

**కలెక్టరేట్ సందర్శన..**

నేషనల్ డిఫెన్స్ కాలేజీ అఫ్ మినిస్ట్రీ, డిఫెన్స్ కోర్స్ ఆన్ నేషనల్ సెక్యూరిటీ అండ్ స్ట్రాటజిక్ స్టడీస్ 16 మంది సభ్యుల బృందం బుధవారం బయాలజికల్ ఇండస్ట్రీస్‌ని సందర్శించారు. అనంతరం మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా సమీకృత కలెక్టరేట్‌కు విచ్చేసిన వారికి జిల్లా కలెక్టర్ గౌతమ్ స్వాగతం పలికారు. జిల్లా పరిపాలన, వివిధ శాఖల గురించి సభ్యులకు కలెక్టర్ వివరించారు.

# టౌన్‌ప్లానింగ్‌లో తిమింగలాలు



చర్యలు తీసుకొనేది మరొకరు.. ఈ జోనల్‌లో దండుకోవడం తప్ప చర్యలు తెలియదు. ఓ సెక్షన్ ఆఫీసర్ తన రూటే వేరు. అక్రమ నిర్మాణాలపై ఎవరు వివరణ కోరినా.. 'నువ్వు ఎవరు నన్ను అడగడానికి, నా క్యాబిన్‌లో నుండి బయటికి వెళ్ళండి' అంటూ దురుసుగా ప్రవర్తిస్తూ వివరణ కోరిన స్థానికులపై ఆయన ఇష్టానుసారంగా దుర్భాషలాడుతున్నారు. నా వెనుక రాజకీయనాయకుల బలం ఉందంటూ ఊగిపోతున్నాడు. ప్రజలు కట్టే టాక్సీలతో జీతాలు తీసుకుంటూ ప్రజలకు సమాధానం చెప్పాల్సిన అధికారే రాజకీయ నాయకులకు తొత్తులుగా పనిచేస్తుంటే రాజకీయ నాయకులు ఇచ్చే అమ్యమ్యాలకు కక్కుతిపడి తన ఇష్టానుసారంగా అక్రమ నిర్మాణాలకు వత్తాసు పలుకుతున్నాడు.

ప్రజలు తనపై పెట్టుకున్న నమ్మకాన్ని తుంగలో తొక్కి రాజకీయ నాయకులకు తలొగడం సరైనది కాదు అని స్థానికులు మండిపడుతున్నారు. సరిగా ఉద్యోగం చేయలేని సెక్షన్ ఆఫీసర్ తన ఉద్యోగ విధులను సక్రమంగా చేస్తే ఇన్ని అక్రమ నిర్మాణాలు ఎక్కడ నుండి పుట్టుకొస్తాయి అని ఈ సెక్షన్ అధికారి సర్కిల్లో ఎక్కడ చూసిన ఆరంతస్తులకు తగ్గేదేలే అన్నట్టు పుట్టగొడుగుల్లా పుట్టుకొచ్చిన వివరణ అడగకూడదు అంటా ఈ అక్రమ నిర్మాణాలపై వివరణలు కోరగా మీరు ఎవరు మీకు ఎందుకు చెప్పాలి అంటూ ఉగిపోతాడు ఒక ఉన్నతమైన స్థానంలో ఉండి కనీస పరిజ్ఞానం లేకుండా తన ఇష్టం వచ్చినట్టు వ్యవహరిస్తున్నారు ముసాపెట్ 23సర్కిల్ ఓ సెక్షన్ అధికారి. బాలాజీ నగర్ డివిజన్, కెపిహెచ్బి డివిజన్లో కలిపి ఈ ఏసిపి, సెక్షన్ అధికారి వచ్చినప్పటి నుండే వందల నిర్మాణాలు అక్రమంగా పుట్టికొచ్చాయని ఇన్టానుసారంగా అనుమతులు జారీ చేసి ఆరు అంతస్తుల నిర్మాణాలకు ముందే సెటిల్మెంట్లు చేసుకొని, ఎవరు ఫిర్యాదులు చేసిన మాకు ఏమీ తెలియదు అన్నట్టు వ్యవహరిస్తూ చర్యలు తీసుకున్న పాపాన లేదు. ఇప్పుడు ఇక్కడున్నా చైన్ మెన్లను ట్రాన్స్ఫర్ చేస్తూ వీళ్ళ ఉనికి కాపాడుకోవడానికి చైన్ మేన్ లను ట్రాన్స్ఫర్ చేస్తున్నారు. పై అధికారుల తప్పులకు కింద స్థాయి సిబ్బందిని ట్రాన్స్ఫర్ చేసి తప్పు వారిపై తోసి వాళ్లను బలి చేసి వీళ్లు తప్పించుకుంటున్నారు. జోన్నల్లో ఎక్కడలేని బదిలీలు కేవలం కూకట్ పల్లి జోనల్ ఆఫీస్ కే సాధ్యమైందని ఇక్కడున్న స్థానిక ప్రజలు నవ్వుకుంటున్నారు. కానీ ఏఎంసిలో చేస్తున్నటువంటి ఉద్యోగి ఈయన మేనేజ్ చేస్తే ఎవరైనా పడాల్సిందే ఈయన గారికి ట్రాన్స్ఫర్ లేవు సుమారు పది సంవత్సరాలుగా ఇక్కడే తిష్ట వేసుకొని కూర్చున్న ఏఎంసీ అధికారి, ఈ అధికారిపైదృష్టి సారించి ఏఎంసీ అధికారి ని ట్రాన్స్ఫర్ లేకుండా అందర్నీ మేనేజ్ చేస్తున్నాడని ఆరోపణలు గట్టిగానే వినిపిస్తున్నాయి.

# రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ తుగ్లక్ పాలన

రుణమాఫీ,రైతు బంధు,దళిత బందు చేస్తామని చెప్పి మోసం చేశారు.ఉచిత కరెంట్ ఉసేలేదన్నారు. విద్యుత్ లో అంతరాయం ఏర్పడిందన్నారు.రాబోయే ఎంపీ ఎన్నికల్లో బిఆర్ఎస్ అభ్యర్థి ని గెలిపించాలని కోరారు. ఓటుతోనే బుద్ధి చెప్పాలన్నారు.కాంగ్రెస్ పార్టీఆరు గ్యారెంటీలు అమలుకు నోచడంలేదన్నారు.బిఆర్ఎస్ పాలనలోనే ప్రతిఒక్కరికి న్యాయం జరిగిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం దళితుల పట్ల చిన్న చూపు తగదన్నారు.ఈ సందర్భంగా బిఆర్ఎస్ నాయకులు శ్రీనివాస్ చారి, ఎంపీటీసీ ఫోరం జిల్లా ఆధ్యక్షులు సాయిరెడ్డి, ఎస్సీ సెల్ నాయకులు హన్మంతు కలిసి మాట్లాడుతూ రోహిత్ రెడ్డి నాయకత్వంలో పనిచేసేందుకు మేము సిద్దమన్నారు. బిఆర్ఎస్ పార్టీ ని మోసం చేసి కాంగ్రెస్ పార్టీలో చేరడం సిగ్గు చేటన్నారు.5సంవంత్సరాల లో రంజిత్ రెడ్డి జిల్లా కు చేసిందేమిలేదన్నారు. కేవలం కోడిగుడ్డు పంచారని ఎద్ధేవ చేశారు.ఎంపీ ఎన్నికల్లో రంజిత్ రెడ్డి ని ఓడగొట్టడమే ప్రదాన లక్ష్యం అన్నారు. ఎమ్మెల్సీ మహేందర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ కోసం పనిచేస్తున్నారని దమ్ముధైరం ఉంటే ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేయాలన్నారు.బిజేపి మాజీ ఎంపి కోండ విశ్వేశ్వర్ రెడ్డి దుప్పట్లు బోటింగ్ ల పై ఉన్న శ్రద్ద అబివృద్ధి పై లేదన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను అమలు చేయాలని తెలిపారు. గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీని ప్రజలు తరిమి తరిమికొడతారు.పార్లమెంట్ ఎన్నికల్లో తగిన గుణపాఠం తప్పదన్నారు. జిల్లాకు పట్టిన దలిద్రం పోయిందన్నారు. ఇంకో ఇద్దరిని సాగనంపితే పనైపోతుందన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటి మాజీ వైస్ చైర్మన్ వెంకట్ రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు బషీరాబాద్ మండల పార్టీ అధ్యక్షులు నర్సిరెడ్డి, నరుకుల నరేందర్ గౌడ్, కౌన్సిలర్ వరాల శ్రీనివాస్ రెడ్డి, రవీందర్, యువనాయకులు, అనిల్ బాండ్, ఎర్రం శ్రీధర్,రాజన్ గౌడ్, ఇంతియాజ్ బాబ,వీరప్రసాద్,తదితరులు ఉన్నారు.



# అక్రమ నిర్మాణాలపై అధికారుల ఉక్కుపాదం

**చీర్యాలలో 9 నిర్మాణాలు నేలమట్టం**

**మారని మాజీ ప్రజాప్రతినిధుల వైఖరి.. గ్రామస్తుల ఆవేదన**

**కీసర, మర్చి 20 (జనంసాక్షి) :** ప్రభుత్వ భూముల్లో అక్రమ నిర్మాణాలు చేపడితే చట్టపరమైన చర్యలు తీసుంటామని కీసర తహసీల్దార్ అశోక్ కుమార్ హెచ్చరించారు. కీసర మండల పరిధిలోని చీర్యాల గ్రామంలో ప్రభుత్వ భూమిలో నిర్మించిన అక్రమ నిర్మాణాలపై రెవెన్యూ అధికారులు ఉక్కుపాదం మోపారు. తహసీల్దార్ అశోక్ కుమార్ ఆధ్వర్యంలో పోలీసుల పహారాల సహకారంతో బుధవారం చీర్యాల రెవెన్యూ పరిధిలోని 59 సర్వే నెంబర్ లో ప్రభుత్వలో వెలసిన 9 ఇండ్లను నేలమట్టం చేశారు. ఈ సందర్బంగా తహసీల్దార్ అశోక్ కుమార్ మాట్లాడుతూ.. ఎవరైనా ప్రభుత్వ భూముల్లో అక్రమ నిర్మాణాలు చేపడితే చట్టపరమైన చర్యలు తీసుంటామని హెచ్చరించారు.అధికారులు ఎన్ని చర్యలు చేపట్టిన, మాదే ప్రజాప్రతినిధులు వివిధ రాజకీయ పార్టీ నాయకులు అమాయకులను మోసం చేస్తున్నారని.. గ్రామస్తులు, ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ అధికారులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.




# తెలంగాణ బీసీ కార్పొరేషన్ చైర్మన్‌గా జేరిపాటి జైపాల్ నియామకం హర్షనీయం

**హెూప్ ఫౌండేషన్ చైర్మన్ కొండా విజయ్ కుమార్**



**శేరిలింగంపల్లి, మార్చి 20 (జనంసాక్షి) :** తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం నిజమైన ప్రజా పరిపాలనను కొనసాగిస్తుందని, ఎందుకు నిదర్శనంగా రాష్ట్రంలో ఈ మధ్యకాలంలో వివిధ కార్పొరేషన్లకు చేపట్టిన చైర్మన్ ల నియామకమే నిలువెత్తు నిదర్శనం అన్నారు. ఈ మేరకు బుధవారం తెలంగాణ రాష్ట్ర బిసి కార్పొరేషన్ చైర్మన్ జేరిపాటి జైపాల్ ను హెూప్ ఫౌండేషన్ చైర్మన్, తెలంగాణ హాకీ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కొండా విజయ్ కుమార్ మర్యాదపూర్వకంగా కలుసుకొని ప్రత్యేక అభినందనలు తెలిపారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో జైపాల్ తో కలిసి విజయ్ కుమార్ మాట్లాడుతూ... ప్రజాక్షేత్రంలో దీర్ఘకాలికంగా కొనసాగుతూ నిజమైన ప్రజా నాయకులుగా ముద్రపడిన సీనియర్ రాజకీయవేత్త జేరిపాటి జయపాల్ కు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంలో బీసీ కార్పొరేషన్ చైర్మన్ గా పదవి లభించడంతో ఆయనకు సముచిత స్థానం లభించిందన్నారు. బీసీ సామాజిక వర్గానికి చెందిన జైపాల్ బీసీ కార్పొరేషన్ చైర్మన్ గా బాధ్యతలను స్వీకరించడంతో తెలంగాణ రాష్ట్రంలోని బిసి వర్గాలకు తప్పకుండా న్యాయం జరుగుతుందని ఆయన ఆశాభావం వ్యక్తంచేశారు. రాష్ట్రంలోని బిసి సామాజిక వర్గాల అభ్యున్నతి, సంక్షేమం విషయంలో జేరిపాటి జైపాల్ నిర్మాణాత్మక కార్యాచరణతో ముందుకు సాగుతారని, బీసీల సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన ధ్యేయమని కొండా విజయ్ కుమార్ అభివర్ణించారు. ఈ కార్యక్రమంలో హెూప్ ఫౌండేషన్ ప్రతినిధులు రెడ్డి ప్రవీణ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రథయాత్ర ఊరేగింపులో పాల్గొన్న కాంటెస్టెడ్ ఎమ్మెల్యే శ్రీనివాస్ రెడ్డి



**రాజేంద్రనగర్, మార్చి20 (జనం సాక్షి) :** అత్తాపూర్ డివిజన్ లో ని శ్రీ యమ్ మిత్ర మండలం అధ్వర్యంలో బుధవారం నిర్వహించిన శ్రీ కృష్ణ భగవానుడు పూజ యాత్ర ఊరేగింపు కార్యక్రమం అంగరంగ వైభవంగా కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా రాజేంద్రనగర్ నియోజకవర్గం కాంటెస్టెడ్ ఎమ్మెల్యే తోకల శ్రీనివాస్ రెడ్డి పాల్గొని రథయాత్రలో శ్రీకృష్ణుని ఘనంగా పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో డివిజన్ అద్యక్షులు ఎస్. విజయ్ కుమార్, పవన్, జగదీష్, పాండు యాదవ్, శంకర్ రెడ్డి, పాల్గొన్నారు.

# కాప్రా డివిజన్ సమస్యలపై ఇన్చార్జి పరమేశ్వర్ రెడ్డికి వినతి



కాప్రా, మార్చి 20 (జనంసాక్షి) : ఉప్పల్ నియోజికవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి, కాంటెస్ట్ ఎమ్మెల్యే మందముల పరమేశ్వర్ రెడ్డి ని బుధవారం కాప్రా కార్పోరేటర్ స్వర్ణరాజ్ శివమణి కాప్రా కాంగ్రెస్ నాయకులతో కలిసి పరమేశ్వర్ రెడ్డి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి వినతి పత్రం అందజేశారు, కాప్రా లోని పలు సమస్యల గురించి చర్చించారు. సానుకూలంగా స్పందించిన పరమేశ్వర్ రెడ్డి మాట్లాతూ.. ఉప్పల్ అబివృద్ధి నా ధ్యేయం అని గెలిచినా, ఓడిన ఉప్పల్ నియోజకవర్గం అబివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తానని హామీ ఇచ్చారు, ఇటీవల తాను ముఖ్యమంత్రిరేవంత్ రెడ్డి చొరవతో ఉప్పల్ నియోజకవర్గానికి రూ: 12 కోట్ల నిధులు తీసుకువచ్చానన్నారు. నియోజకవర్గ అభివృద్ధికి మరిన్ని నిధులు తీసుకువచ్చేందుకు కృషి చేస్తానన్నారు. అదేవిధంగా కాప్రా డివిజన్ లోని సమస్యల పట్ల తనకు అవగాహన ఉందన్నారు. సీఎం దృష్టికి తీసుకువెళ్లి సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు. రానున్న వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకొని జరమండలి అధికారి జనరల్ మేనేజర్ సంతోష్ తో ఫోన్లో మాట్లాడి నీటి ఎద్దడి లేకుండా అన్ని చర్యలు తీసుకోవాలని కోరారు. కాప్రా డివిజన్ అభివృద్ధికి పాటుపడుతున్న కార్పోరేటర్ స్వర్ణరాజ్ ను పరమేశ్వర్ రెడ్డి ప్రశంసించారు. అదేవిధంగా జరగనున్న లోక్ సభ సార్వత్రిక ఎన్నికలలో మల్కాజిగిరి పార్లమెంటు సీటును కైవసం చేసుకుని సీఎం రేవంత్ రెడ్డికి బహుమతిగా ఇవ్వాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ కాప్రా నాయకులూ మాజీ వార్డుమెంబర్ మచ్చ శ్రీకాంత్ గౌడ్, పవన్, విట్టల్ నాయక్, పూర్ణ యాదవ్, రాకేష్ యాదవ్, సాయి యాదవ్, నాగరాజు, మల్లారెడ్డి, సోమనాథ్, అలీ, ప్రదీప్, సాదిక్, ఖాన్, చెంద్ర రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## హయత్ నగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడుగా టి శ్రీనివాస్ గౌడ్ నియామకం



ఎల్బీనగర్ మార్చి 20 (జనం సాక్షి) : హయత్ నగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా టి శ్రీనివాస్ గౌడ్ (అలియాస్ టైగర్ శ్రీనివాస్)ను నియమిస్తూ ఈ మేరకు రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చల్ల నరసింహారెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు . నియామక పత్రాన్ని రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు షేక్ పర్వేజ్ చేతుల మీదుగా ఇచ్చారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ నాపై నమ్మకంతో డివిజన్ అధ్యక్ష పదవి కట్టబెట్టినందుకు రంగారెడ్డి జిల్లా డిసిసి అధ్యక్షులుచల్ల నరసింహారెడ్డికి, సహకరించిన ఇతర నాయకులకు, కార్యకర్తలకుఈ సందర్భంగా శ్రీనివాస్ గౌడ్ కృతజ్ఞతలు తెలిపారు. డివిజన్లో కార్యకర్తలు అందరిని కలుపుకొని పోయి, పార్టీని బలోపేతం చేసి పార్లమెంట్ ఎన్నికలలో అభ్యర్థి గెలుపులకు తమ వంతు కృషి చేస్తామని తెలియజేశారు.

## రోడ్డు మరమతులు చేయండి



మర్పల్లి మార్చి 20 (జనంసాక్షి) మర్పల్లి మండల కేంద్రం నుండి ఫంక్షన్ హాల్ దాటిన తరువాత మూలమలుపు వద్ద రోడ్డు పూర్తిగా గుంతల మయం అయ్యింది. అటువైపుగా వెళ్లే వాహనదారులు ఆ గుంతల మయమైన రోడ్ల వల్ల ప్రమాదాల కు గురవుతున్నారు. గుంతలపడ్డ రోడ్డుపై అధికారులు మట్టితో పూడ్చడంతో, ఇటీవల కురిసిన కొద్దిపాటి వర్షానికి ఆ మట్టి చిత్తడిగా మారి వాహనదారులకు రాకపోకలకు ఇబ్బందిగా మారింది. ఇప్పటికైనా అధికారులు స్పందించి రోడ్డు మరమ్మత్తులు చేయాలని ప్రజలు, వాహనదారులు కోరుకుంటున్నారు.

## వైద్యం వికటించి యువకుడు మృతి



దోమ మార్చ్ 20(జనం సాక్షి) : దోమ మండల పరిధిలోని ఊటుపల్లికి చెందిన బంటు శ్రీనివాస్ (29) వైద్యం వికటించి మృతిచెందాడు. చాతి నొప్పితో భాదపడుతూ పరిగిలోని ఆర్ఎంపి డాక్టర్ గఫార్ దగ్గరకు వెళ్లిన శ్రీనివాస్ కు వైద్య పరీక్షలు చేసి కొన్ని మందులు ఇచ్చిన ఆర్ఎంపి డాక్టర మందులు వేసుకున్న పదినిమిషాల్లో కుప్పకూలిన శ్రీనివాస్. వెంటనే పరిగి ప్రభుత్వ ఆసుపత్రికి తరలింపు చేయగా అప్పటికే మృతి చెందినట్టు నిర్ధారించిన డాక్టర్లు. ఆర్ఎంపి డాక్టర్ క్లీనిక్ వద్ద ఆందోళన తెలిపిన భాదిత కుటుంబ సభ్యులు, గ్రామస్థులు. శ్రీనివాస్ మృతికి కారణమైన ఆర్ఎంపి డాక్టర్ పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ సాధారణ మందులిచ్చి పంపించానంటున్న ఆర్ఎంపి డాక్టర్ శ్రీనివాస్ మృతికి తనకు ఎలాంటి సంబంధం లేదంటున్న ఆర్ఎంపి మృతుడు శ్రీనివాస్ కు భార్య ఇద్దరు పిల్లలు గతంలో ఈ వైద్యుడి నిర్లక్షంతో ఓ మహిళ మృతిసీసీ కెమెరా దృశ్యాలు అడగగా... ఇవ్వడానికి సదరు ఆర్ఎంపి వైద్యుడు నిరాకరించాడు.

## అంగరంగ వైభవంగా శ్రీవారి అభిషేకం




హైదరాబాద్, మార్చి 20 (జనంసాక్షి) : శ్రీ సముద్రాల శ్రీనివాస చార్యులు, గోవర్ధన భట్టాచార్యుల వారి పరివారంచే శ్రీ వేంకటేశ్వర స్వామి దేవస్థానంలో అంగరంగ వైభవంగా శ్రీవారి అభిషేకం కార్యక్రమం జరిగినది. అపోలో ఆసుపత్రి ప్రాంగణంలో వేంచేసి ఉన్న ఆమోదగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి 3వ పుష్కర, 36వ వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా ఈ రోజు స్వామి వారి అభిషేకము, తిరువీది, నిత్య హెూమం జరిగినది. ఈ కార్యక్రమం పద్మవిభూషణ్, అపోలో హాస్పిటల్స్ గ్రూప్ చైర్మన్ డాక్టర్ ప్రతాప్ సి రెడ్డి దంపతులతో పాటు పలువురు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారి అభిషేకాన్ని తిలకించి తరించి పోయారు. భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేసి వేద పండితులు వేద ఆశీర్వచనములు అందజేశారు.

## వృద్ధుడు అదృశ్యం



జవహర్ నగర్, మార్చి 20 (జనంసాక్షి) : ఇంటి నుంచి బయటకు వెళ్ళిన వృద్ధుడు అదృశ్యమయ్యాడు. ఈ సంఘటన జవహర్ నగర్ పోలీస్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. సర్కిల్ ఇన్స్పెక్టర్ నాగరాజ్ కథనం ప్రకారం... జవహర్ నగర్ కార్పొరేషన్ కేసీఆర్ నగర్ కాలనీలో బండ తాయప్ప, భార్య తాయమ్మతో కలిసి నివాసముంటున్నాడు. ఈ నెల 19న ఇంటి బయటకు వెళ్ళి ఇంత వరకు తిరిగి రాలేదు. దీంతో తాయప్ప (65) ఆచూకి కోసం చుట్టుప్రక్కల, బంధువుల వద్ద వెతికిన సమాచారం లభించలేదు. ఈ మేరకు కుటుంబసభ్యులు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. తాయప్పకు మతిస్థిమితం లేదని ఫిర్యాదులో పేర్కొన్నారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## శ్రీ హరిహర శివ నరసింహ దేవస్థానం భుమిపూజ

- పాల్గొన్న ఎమ్మెల్యే బండారి లక్ష్మా రెడ్డి



కాప్రా, మార్చి 20 (జనంసాక్షి) : కాప్రా, తిరుమల శివపురి కాలనీలోని శ్రీ హరిహర, శివ, నరసింహ దేవస్థానం లో బుధవారం అభివృద్ధి పనిలో భాగంగా భుమిపూజ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి హాజరై ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమం లో నాయకులు బైరి నవీన్ గౌడ్, ప్రధాన కార్యదర్శి గిల్బర్ట్, శ్రీ హరిహర శివ నరసింహ దేవస్థానం కమిటీ సభ్యులు చంద్రశేకర్ రావు, సుమన్ యాగంటి, రాంగోపాల్ రెడ్డి, రాజ బురడి, గణేష్ గిరి, రేవంత్ రాగం, బిట్ల రమేష్, సుజిత్ బిల్లం, సురేష్ భలేరావు, వెంకటి రవి కుమార్, బాల భాస్కర్ రావు, యోగానంద్, నాగేంద్రనాథ్ తదితరులు పాల్గోన్నారు.

## సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం



కాప్రా, మార్చి 20 (జనం సాక్షి) : ఆర్యవైశ్య సోదర సోదరీమణులు ఎన్నో సంవత్సరాల పోరాటం చేసిన పలితంగా కాంగ్రెస్ పార్టీ గుర్తించి ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఆర్యవైశ్య కార్పొరేషన్ ప్రకటించిన సందర్భంగా బుధవారం మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా వాసవి మిత్ర మండలి ఆధ్వర్యంలో ఈసీఐఎల్ చౌరస్తా లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలభిషేకం చేశారు. ఈ సందర్భంగా పేద ఆర్యవైశ్యులకు కార్పొరేషన్ ద్వారా మేలు జరుగుతుందన్నారు, ఈ కార్యక్రమంలో అధ్యక్షులు పెద్ది నాగరాజు గుప్తా, ప్రధాన కార్యదర్శి రెబెల్లి శ్రీనివాస్ గుప్తా, కోశాధికారి రామిణి తిరుమలేష్ గుప్తా, కార్యనిర్వాహక కార్యదర్శి గంప కృష్ణ గుప్తా, ఉపాధ్యక్షులు, కార్యదర్శులు, కార్యవర్గ సభ్యులు సభ్యులు, ఇతర సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఈటెల పుట్టినరోజు పేదలకు నిత్యావసర సరుకులు పంపిణీ



శామీర్ పేట్ (జనం సాక్షి) : తెలంగాణ రాష్ట్ర ఉద్యమ నేత హుజురాబాద్ మాజీ శాసన సభ్యులు భారతీయ జనతా పార్టీ మేడ్చల్ మల్కాజిగిరి పార్లమెంటు సభ్యులు ఈటల రాజేందర్ పుట్టినరోజు సందర్భంగా హెూమ్ ఫర్ ద డిసబిలిటి జగంగూడా వద్ద సుమారు 500 మందికి పైచిలుకు వాటర్ బాటిళ్లు, బిరియని అందించడంతో పాటు షామిర్ పేట ప్రభుత్వ హాస్పిటల్‌లో రోగులకు బ్రేడ్, బిస్కిట్స్ ప్యాకెట్లు అంద జేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర నాయకులు కాసుల ఈశ్వర్ గౌడ్,మాధవ రెడ్డి కాసుల కరుణాకర్ గౌడ్ తో పాటు మేడ్చల్-జిల్లా బీజేపీ మెడికల్ సెల్ కన్వీ నర్ మంచినీళ్ళ లక్ష్మణ్ బీజేపీ తూము కుంట మున్సిపాలిటీ నాయకులు,ఈటెల రాజేందర్ అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# చల్లా నరసింహ రెడ్డికి ఘన సన్మానం



**వక్క లంక శ్రీనివాసరావు**

**ఎల్బీనగర్, మార్చి 20 (జనం సాక్షి)**

తెలంగాణ పట్టణ మౌలిక సదుపాయాల ఆర్థిక శాఖసంస్థ చైర్మన్‌గా నియామకమైన రంగారెడ్డి జిల్లా డిసిసి అధ్యక్షులు చల్లా నరసింహారెడ్డిని రంగారెడ్డి జిల్లా ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ కార్యదర్శి వక్కలంక శ్రీనివాసరావు బుధవారం నాడు రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం మందమల్లమ్మ వద్ద ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వక్కలంక శ్రీనివాసరావు మాట్లాడుతూ, కార్యకర్తల కష్టంతో సంపూర్ణ మెజార్టీతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ఈ రాష్ట్రంలో తిరుగులేని మెజార్టీని సాధించిందని రానున్న పార్లమెంటు ఎన్నికల్లో కూడా ప్రతి కార్యకర్త కష్టపడి పనిచేసే కాంగ్రెస్ను కేంద్రంలో అధికారంలోకి తేవాలని, అందుకు చల్లా నరసింహారెడ్డి లాంటి సీనియర్ నాయకులు కృషి చేయాలని వక్క లంక శ్రీనివాసరావు అన్నారు. మందమల్లమ్మ గార్డెన్ సమీపంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఆరు నెలల్లో కూలుతుంది అని దోచుకొని దాచుకున్న వారు పార్టీపై అవాకులు చెవాకులు పేలుతున్నారని, అలాంటి వారికి సమాధానం చెప్పే మా ముఖ్యమంత్రి నేతృత్వంలో సమాజం అంతా పనిచేసే గతంలో పనిచేసిన ప్రభుత్వాన్ని, కూకటి వేళ్లతో పెకిలించి వేయాలని కోరారు. ఈ సందర్భంగా చల్లా నరసింహారెడ్డి మాట్లాడుతూ, రాష్ట్ర ముఖ్యమంత్రి తనపై పెట్టిన బాధ్యతను పట్టణాభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని అన్నారు. తనకు ఈ పదవి అప్పగించిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి రంగారెడ్డి జిల్లా ఇన్చార్జి మంత్రివర్యులు దుద్దిళ్ల శ్రీధర్ బాబుకి ఇబ్రహీంపట్నం శాసనసభ్యులు మల్రెడ్డి రంగారెడ్డికి ఏఐసీసీ కార్యదర్శి మధు యాష్కీ గౌడ్ కి కిచ్చన్న గారి లక్ష్మారెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు పులి నవీన్, బాబు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఈటల రాజేందర్ జన్మదిన వేడుక

- **కేక్ కట్ చేసి అన్న దానం నిర్వహించిన సుద్దాల మధు మోహన్ ముదిరాజ్**
- **హాజరైన ఏనుగు సుదర్శన్ రెడ్డి**

**జవహర్ నగర్ మార్చి 20, జనం సాక్షి :**

మల్కాజ్గిరి పార్లమెంట్ నియోజకవర్గం బీజేపీ పార్టీ ఈ టల రాజేందర్ జన్మదినం సందర్భంగా జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్లోని బీజేపీ సీనియర్ నాయకులు సుద్దాల మధు మోహన్ ముదిరాజ్, బీజేపీ సీనియర్ నాయకులు శ్రీనివాస్, ఆధ్వర్యంలో బీజేఆర్ నగర్ ఆంజనేయ స్వామి దేవాలయం వద్ద కేకు కట్ చేసి టపాకాయలు కాల్చి అన్న దానం చేసి ఘనంగా జన్మదిన వేడుకలను నిర్వహించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ జరగబోయే పార్లమెంట్ ఎలక్షన్స్ లో మల్కాజ్గిరి నియోజకవర్గం నుండి బీజేపీ పార్టీ అభ్యర్థి ఈటల రాజేందర్ ను బారిమెజార్టీ తో గెలిపించాలని అన్నారు.కార్యక్రమంలో బీజేపీ మేడ్చల్ కంటె స్టేడ్ ఎమ్మెల్యే బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఏనుగు సుదర్శన్ రెడ్డి, మాట్లాడుతూ బీజేపీతోనే అభివృద్ధి సాధ్యమని, మోడీ నాయకత్వంలో ముచ్చటగా మూడోసారి భారతీయ జనతా పార్టీ అధికారంలోకి వస్తుందని ఈ సందర్భంగా అన్నారు, మల్కాజిగిరి పార్లమెంట్ నియోజకవర్గం లో ఈటల రాజేందర్ గెలుపు తధ్యమని,బీజేపీ పార్టీ గెలుపు కొరకు ప్రతి ఒక్క కార్యకర్త కృషి చేయాలని పిలుపునిచ్చారు, ఈ



కార్యక్రమంలో జవహర్ నగర్ బీజేపీ పార్టీ, అధ్యక్షులు కమల్ సీనియర్ నాయకులు బాలరాజు జవహర్ నగర్ మహిళా ఉపాధ్యక్షురాలు మహేశ్వరి, సంతోష్ గుప్తా, జోగారావు,సన్నీ, లక్ష్మి, శ్రవణ్, బిజెపి నాయకులు అభిమానులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.




## ఈటల రాజేందర్ జన్మదిన వేడుకలు

**ఎల్బీనగర్ మార్చి 20 (జనం సాక్షి)**

హయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవ జీవన్ రెడ్డి ఆధ్వర్యంలో భారతీయ జనతా పార్టీ మల్కాజ్గిరి పార్లిమెంట్ అభ్యర్థి ఈటల రాజేందర్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమకారులు, తెలంగాణ ముద్దుబిడ్డ ఈటల రాజేందర్‌కి వారు జన్మదిన శుభాకాంక్షలు తెలుపారు.కల్మషం లేని వ్యక్తిత్వం మచ్చలేని నాయకత్వం ప్రతిక్షణం ప్రజాహితం కోసం పరితపించే జనహృదయనేతకు రానున్న పార్లమెంటు ఎలక్షన్లో ప్రతి ఒక్కరూ ఈటెల రాజేందర్‌ను బలపరిచి కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మల్కాజ్గిరి పార్లమెంట్ జాయింట్ కన్వీనర్ బండారి భాస్కర్, డివిజన్ అధ్యక్షులు ఉగాది ఎల్లప్ప, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# శివనామ స్మరణతో మారు మోగిన ఎల్ల కొండ గ్రామం

### అంగరంగ వైభవంగా రత్తోత్సవం వేలాదిగా తరలివచ్చిన భక్తులు

**వికారాబాద్ రూరల్ మార్చి 20 (జనం సాక్షి)**

ఎల్లకొండ గ్రామం శివనామస్మరణతో మారు మోగింది వికారాబాద్ జిల్లా నవాబుపేట మండలం ఎల్లా కొండ గ్రామంలో పార్వతి పరమేశ్వరుల జాతర మహోత్సవంలో భాగంగా మంగళవారం రాత్రి రథోత్సవం గ్రామంలోని వీధుల గుండా తిరుగుతూ బుధవారం పార్వతీ పరమేశ్వరుల సన్నిధికి చేరుకుంది. పార్వతి పరమేశ్వరుల కమిటీ చైర్మన్ పట్లోళ్ల భరత్ రెడ్డి ఆధ్వర్యంలో భారీ స్థాయిలో జాతర మహోత్సవం జరిగింది భక్తులకు అన్నదాన కార్యక్రమం త్రాగునీటి వసతి ఆరోగ్య శిబిరం వంటి సదుపాయాలు కల్పించారు.



తెలంగాణ రాష్ట్రంలోని ప్రసిద్ధి గాంచిన ఎల్లకొండ పార్వతి పరమేశ్వరుల జాతర మహోత్సవానికి రాజకీయాలకతీతంగా అన్ని పార్టీల నాయకులు సమన్వయంతో ఏర్పాటు చేశారు త్రయోదశి నాగవల్లి కార్యక్రమాలతో పార్వతి పరమేశ్వరులను రథంపై ఊరేగింపు జరిపి ఆలయ సన్నిధిలోకి చేర్చారు. జిల్లా ప్రజలే కాకుండా ఇతర జిల్లాల ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు గ్రామస్తులు రావు గారి వెంకట్ రెడ్డి ప్రభాకర్ రెడ్డి మహేందర్ రెడ్డి కొండ యాదవ్ తదితరులు సమక్షంలో జాతర మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ముందస్తు జాగ్రత్తగా గ్రామంలో పోలీసు బంధ భక్తులు నిర్వహించా మనీ ఆలయ కమిటీ చైర్మన్ పట్లోళ్ల భరత్ రెడ్డి తెలిపారు.





## రమేష్‌ను భారీ మెజారిటీతో గెలిపించాలి

### నామినేషన్ దాఖలు చేసిన అభ్యర్థి రమేష్

**ఎల్బీనగర్ మార్చి, 20 (జనం సాక్షి)**

ఎల్బీ నగర్‌లోని రంగారెడ్డి జిల్లా కోర్టు అవరణంలో రంగారెడ్డి జిల్లా బార్ అసోసియేషన్ ఎన్నికలల్లో ప్రెసిడెంట్ పదవికి అభ్యర్థిగా జిల్లా రమేష్ (అడ్వకేట్) భారీ ఎత్తున తనకు మద్దతు తెలిపిన అడ్వకేట్ సోదరా, సోదరీమణులాతో కలిసి నామినేషన్ దాఖలు చేశారు. తదనంతరం కోర్టులో ప్రతి ఒక్క న్యాయవాదినీ కలిసి తమ అభ్యర్థి జిల్లా రమేష్‌కి ఓటు వేసి గెలిపించావాల్సిందిగా కోరుతూ ఎన్నికల ప్రచారం నిర్వహించిన ఆయన మద్దతుదారులు. ఈ కార్యక్రమంలో సీనియర్ న్యాయవాదులు ఈగల సురేష్, శేషగిరిరావు, ముత్యం చారి, భగీరథ, శ్రీశైలం, నర్సింహ్మా, జలకం కిషోర్, సన్నీ యాదవ్, అర్జున్, విఘ్నేష్, కైసర్, వీర్ నాయక్, పెద్దవూర సైదులు, హనుమంత్, బానోత్ శ్రీను నాయక్, కొమరయ్య, రామారావు, రాజేంద్ర ప్రసాద్, బసవరాజ్, ప్రదీప్ ముదిరాజ్, శిరీష, విజయకుమారి, లలిత, రామ చందన, అశ్విని, భాగ్య, నవీన్‌లిబి తదితరులు పాల్గొన్నారు.



## జన్మదిన వేడుకల్లో సర్పంచుల సంగం మాజీ అధ్యక్షులు

**దోమ మార్చ్ 20(జనం సాక్షి)**

దోమ మండల కేంద్రనికి చెందిన గానుగ ఆంజనేయులు కూతురు శ్రీ విద్య జన్మదిన వేడుకల్లో దోమ మండల సర్పంచుల సంఘం మాజీ అధ్యక్షులు కే.రాజిరెడ్డి పాల్గొని చిన్నారిని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో శివభాస్కర్ రెడ్డి, మైను, నరేష్, బాల కిష్టయ్య, వెంకటేష్, నర్సిములు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీరామ్ నగర్ కాలనీలోని సమస్యలు పరిష్కరిస్తా కార్పొరేటర్ మొద్దులచ్చిరెడ్డి

**ఎల్బీనగర్, మార్చి 20 (జనం సాక్షి)**



బియన్ రెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని శ్రీరామ్ నగర్ కాలనీ సంక్షేమ సంఘం సభ్యులు నూతన కమిటీని నియమించుకున్న సందర్భంగా కమిటీ సభ్యులు బి.ఎన్.రెడ్డి నగర్ డివిజన్ జిహెచ్ఎంసి కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించడం జరిగింది. కాలనీ అభివృద్ధి, సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలని కోరడం జరిగింది. స్పందించిన కార్పొరేటర్ అతి త్వరలోనే కాలనీలోని ప్రతి సమస్య పరిష్కారం అయ్యే విధంగా కృషి చేస్తానని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షుల రవీందర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి దామోదర్ రెడ్డి, ఉపాధ్యక్షులు ఉపేందర్ రెడ్డి,కోశాధికారి రవీందర్ రెడ్డి, సంయుక్త కార్యదర్శి ప్రసాద్, నాగమణి, ఆర్గనైజింగ్ సెక్రటరీ మల్లారెడ్డి, వెంకట్ రెడ్డి,భూపతిరెడ్డి అడ్వైజర్స్ రంగారెడ్డి, రాధాకృష్ణ, కృష్ణ, లక్ష్మీనారాయణ మరియు తదితరులు పాల్గొన్నారు.



## రెవెన్యూ శాఖ మంత్రి శ్రీనివాస్ రెడ్డిని కలిసిన నవాబుపేట మండల కాంగ్రెస్ నాయకులు

**వికారాబాద్ రూరల్ మార్చి 20 (జనం సాక్షి)**

తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని, రాష్ట్ర హౌసింగ్ బోర్డ్ చైర్మన్ మువ్వ విజయ బాబును చేవెళ్ల నియోజకవర్గ ఇన్చార్జి సామిన భీమ్ భరత్ ఆధ్వర్యంలో నవాబుపేట మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి కాలువలతో సత్కరించారు. ఈ సందర్భంగా నియోజకవర్గానికి అత్యధిక నిధులు కేటాయించాలని రెవెన్యూ మంత్రిని హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్‌ను కోరినట్లు తెలిపింది దీనిపై వారు సానుకూలంగా స్పందించారు. తెలంగాణ రాష్ట్రంలో అన్ని గ్రామాలను అంచెలంచెలుగా అభివృద్ధి పరుస్తామని అవసరమైన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయిస్తామని వారు హామీ ఇచ్చారు. భూ సమస్యల పరిష్కారం కోసం తమ వంతు ఎల్లప్పుడూ ఉంటుందని రెవెన్యూ శాఖ మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ళ అసెంబ్లీ ఇంచార్జీ పామేన భీమ్ భరత్, చేవెళ్ళ యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ఉపేందర్ రెడ్డి, నవాబు పేట మండల వర్కింగ్ ప్రెసిడెంట్ కొండల్ యాదవ్, మండల నాయకులు సాయి కుమార్, మహేందర్ రెడ్డి మరియు తదితరులు పాల్గొన్నారు.



## శామీర్ పేట్ గ్రామ పంచాయతీ నర్సరీని పరిశీలించిన డిఆర్‌డిఓ సాంబ శివ రావు

**శామీర్ పేట్ మార్చి 20(జనం సాక్షి ):**

శామీర్ పేట్ గ్రామ పంచాయతీ పెద్దమ్మ కాలనీలో నిర్వహిస్తున్న నర్సరీని డిఆర్‌డిఓ సాంబ శివరావు ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ మమత భాయి, ఈసి సూర్య, తదితరులు పాల్గొన్నారు.



## శ్రీ చైతన్య స్కూలును ప్రారంభించిన ఏజిఎం చైతన్య


**ఎల్బీనగర్, మార్చి 20 ( జనం సాక్షి)**

ఎల్బీనగర్..హస్తినాపురం డివిజన్ పరిధిలోని సత్యదేవ్ ఎన్క్లేవ్, దేవకమ్మ తోట జడ్పీ రోడ్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీ చైతన్య స్కూల్ సీబీఎస్ఈ కరికులంను ఏజిఎం సతీష్ ముఖ్య అతిథిగా హాజరై రవీందర్ రెడ్డి, వెంకట్ రెడ్డి, ప్రిన్సిపల్ భువనేశ్వరితో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించి, జ్యోతి ప్రజ్వలన చేసి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కోఆర్డినేటర్స్ రవికుమార్, జితేందర్, రఘు వంశీ, డి సరిత, పుల్లారావు ఏవో ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

# ముచ్చటగా మూడోసారి బీజేపీ అధికారంలోకి రావడం ఖాయం

**జిల్లా అధికార ప్రతినిధి జుంటుపల్లి వెంకట్**

**తాండూరు మార్చి 20(జనంసాక్షి)**



భారతీయ జనతా పార్టీ ముచ్చటగా మూడోసారి అధికారంలోకి రావడం ఖాయమని బిజెపి జిల్లా అధికార ప్రతినిధి జుంటుపల్లి వెంకట్ పేర్కొన్నారు. బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హస్తం పేదల నేస్తం అంటూ పేదల సంక్షేమానికి కేవలం 6గ్యారెంటీలే నిలబెడతాయి అంటూ ప్రగల్భాలు పలికే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే పేద వాడి నడ్డి విరిచి పెనం మీదనుండి పొయిలోకి జరిగినట్లు అయిందన్నారు. గడిచిన 100రోజులకే ఇలా అయితే రాబోయే రోజుల్లో ఇంకెంత భారం మోయాలిసిందో అన్నారు. 6గ్యారెంటీలతో అధికారంలోకి వచ్చాక తెలంగాణ రాష్ట్ర ప్రజలకు భస్మాసుర హస్తం చుపించడమేకకుండ కార్పొరేషన్ లు ఏర్పాటు చేసిన 37కార్పొరేషన్లలో అత్యధికంగా రెడ్లకే కట్టబెట్టారు. రేవంత్ రెడ్డి సీఎం అవ్వకముందే రేడ్లే పరిపాలకులు అని చెప్పిన మాటనే నిజం చేశారు. అలాగే రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కూడ రాష్ట్ర ప్రజలను ఏద్రి వాళ్ళను చేసే విధంగా మాట్లాడి చేతగాని హామీలు ఇచ్చి ఎంపీ లను గెలిపించుకోవాలని చూస్తున్నారు. కానీ రాష్ట్ర ప్రజలు అన్ని గమనిస్తూ గతంలో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో భారీ ఆశలు కలిగించి మోసం చేసిన వారిని ఓడగొట్టి ముచ్చటగా మూడో సారి మళ్ళీ కేంద్రంలో అధికారంలోకి వచ్చేది బీజేపీ పార్టీనే అని ప్రజలు బీజేపీకే పట్టం కడతారు .మరియు చేవెళ్ల పార్లమెంట్‌నీ మోడీకి భాహుమతిగా ఇవ్వడం జరుగుతుందన్నారు.

# చలో హైదరాబాద్ విజయవంతం చేయండి

**సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు కే శ్రీనివాస్**

**తాండూరు మార్చి 20(జనంసాక్షి)**



నేడు సిఐటియు ఆధ్వర్యంలో తలపెట్టిన చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు కే శ్రీనివాస్ పేర్కొన్నారు. బుధవారం ఓ ప్రకటన ద్వారా తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం గ్రామపంచాయతీ కార్మికులను నమ్మించి మోసం చేయడం జరిగిందని గత ప్రభుత్వానికి కార్మికులు పెద్ద ఎత్తున ప్రభుత్వానికి బుద్ధి చెప్పడం జరిగిందన్నారు. నూతనంగా ఏర్పడిన ప్రభుత్వం వందరోజుల వ్యవధిలో గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరిస్తామని వేతనాలు పెంచుతామని వారి మేనిఫెస్టోలోతెలియజేశారు కాగా గ్రామపంచాయతీ కార్మికులకు ప్రస్తుతానికి ఏడు ఎనిమిది నెలలుగా వేతనాలే లేకుండా పోయాయని కార్మికుల కుటుంబాలు వేతనాలు లేని కారణంగా పస్తులు ఉండే పరిస్థితి వచ్చిందన్నారు. ఒంటి దొక్కుతో కార్మికులు పనిచేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పంచాయతీ పంచాయతీ సెక్రెటరీలను స్పెషల్ ఆఫీసర్లను వేతనాలని అడుగుతుండగా. అధికారులు డిజిటల్ కీలు ఇంకా రాలేదని చెక్ పవర్ సాంక్షన్ కాలేదని తెలియజేస్తున్నారు. కావున కార్మికుల కష్టాలు కాంగ్రెస్ ప్రభుత్వానికి తెలియచేయడం కోసం రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు ఆయన తెలియజేశారు. గ్రామపంచాయతీ కార్మికులు అధిక సంఖ్యలో కమిషనర్ కార్యాలయం చేరుకోవాలని సందర్భంగా పిలుపునిచ్చారు.

### తెలంగాణ పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ గుర్నాథ్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసిన బిఆర్ఎస్ నాయకులు

**దౌల్తాబాద్ మార్చి 20 (జనం సాక్షి):**



దౌల్తాబాద్ మండల బిఆర్ఎస్ నాయకులు బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు ప్రమోదరావు, మాజీ జెడ్పిటిసి మోహన్ రెడ్డి, వైస్ ఎంపీపీ మహిపాల్ రెడ్డి, మల్లేశం, భగవంతు, లింగప్ప కొడంగల్ మాజీ ఎమ్మెల్యే, గుర్నాథ్ రెడ్డి ని తెలంగాణ పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ గా ఎన్నికైనందుకు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు ప్రమోదరావు మాట్లాడుతూ గతంలో తమకు రాజకీయ గురువుగా భావించే గుర్నాథ్ రెడ్డికి ఉన్నతమైన పదవి దక్కినందుకు తాము సంతోషపడుతున్నామని తెలియజేశారు. ఇంకా భవిష్యత్తులో ఇంకాపై స్థాయిలో చూడాలని కోరుకుంటున్నామన్నారు.

# ప్రేమ జంటను ఆశీర్వదించిన పెద్దలు



**బషీరాబాద్, మార్చి 20 (జనం సాక్షి)**

బషీరాబాద్ మండల కేంద్రంలో జయంతి కాలనీలో నూతన ప్రేమ జంటను ఆశీర్వదించిన పిఎసిఎస్ వైస్ చైర్మన్ అజయ్ ప్రసాద్, శంకర్ రెడ్డి కలిసి నూతన ప్రేమ జంట వధూవరులను అక్షంతలు వేసి నిండు నూరేళ్ళు చల్లగా ఉండాలని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో రుద్రాక్షల మొగులప్ప, కడమంచి వీరేష్, సంకుల శంకర్, వానరసి రమేష్, నరేష్, శ్రీకాంత్, అనూప్, నర్సిములు, శ్రీకాంత్,రాము, రియాజ్, పస్తం కుమార్, కుల పెద్దలు తదితరులు పాల్గొన్నారు.



## జక్కాను కలిసిన రాగిడి

**మేడిపల్లి (జనంసాక్షి) :** పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మల్కాజ్‌గిరి పార్లమెంట్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి పీర్జాదిగూడ మేయర్ జక్కా వెంకట్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారు పార్లమెంట్ ఎన్నికల్లో ఘన విజయం సాధించాలని ఆకాంక్షిస్తూ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ ఏంపల్ల అనంత రెడ్డి,నాయకులు లేతాకుల రఘుపతి రెడ్డి, బండారి రవీందర్, జావీద్ ఖాన్, మల్లం వెంకటేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



## ఎచ్ఓపి ఎన్నికల్లో అన్ని ఏర్పాట్లపై అధికారులు చర్యలు తీసుకోవాలి

### ఏఆర్ఓ, ఆర్డిఓ వెంకట్ రెడ్డి

**రాజేంద్రనగర్, మార్చి 20(జనం సాక్షి) :** రంగారెడ్డి జిల్లా ఎన్నికల అధికారి ఉత్తర్వుల ప్రకారం బుధవారం రాజేంద్రనగర్ ఏఆర్ఓ, ఆర్డిఓ వెంకట్ రెడ్డి జరగబోయే 2024 సంవత్సరం పార్లమెంట్ ఎన్నికల ఎచ్ఓపి ముఖ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలోని 535 పోలింగ్ స్టేషన్లలో ఎలాంటి అవాంతరాలు లేకుండా ప్రశాంతమైన వాతావరణంలో జరిగేలా చర్యలు చేపట్టాలని ప్రతి పోలింగ్ స్టేషన్ లో ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా మాలిక వసతులు కల్పించాలని ఈ పోలీస్ స్టేషన్లో పర్యవేక్షణలో 49 మంది సెక్టర్ అధికారులను నియమించినట్టు అట్టి సెక్షన్ రూట్ పోలింగ్ కేంద్రాలను సందర్శించి వాటి వివరాలను సమర్పించాలని వారికి ఆదేశాలు జారీ చేశారు. అలాగే మోడల్ కండక్ట్ లో భాగంగా ఎక్కడ కూడా ప్రచారం బహిరంగ సభలు,సమావేశాలు పోలీసుల అనుమతితో నిర్వహించాలని పార్టీ ప్రచారం కొరకు ప్రార్థన మందిరంలో నిర్వహించడం నిషేధమని , అలాగే ఓటర్లను ప్రలోభే పెట్టే ఎలాంటి చర్యలకు పాల్పడినా కూడా వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎమ్మార్వో రవికుమార్ , వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



## సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన గురునాథ్ రెడ్డి

**కొడంగల్ మార్చి 20(జనం సాక్షి) :** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని హైదరాబాద్‌లో తన నివాసంలో ఇటీవల తెలంగాణ రాష్ట్ర పోలీస్ గృహ నిర్మాణ సంస్థ చైర్మన్‌గా తనను నియమించినందుకు మాజీ ఎమ్మెల్యే గుర్నాథ్ రెడ్డి,కొడంగల్ మున్సిపల్ చైర్మన్ జగదీశ్వర్ రెడ్డి సీఎం రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానం చేసి రేవంత్ రెడ్డి చిత్రపటాన్ని బహుమతిగా అందజేశారు.కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# రాష్ట్రంలో టిడబ్ల్యూజేఎఫ్‌కు ప్రత్యేక గుర్తింపు

**టి డబ్ల్యూ జె ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి బసవ పున్నయ్య.**

**మే19న మేడ్చల్ జిల్లా మూడవ మహాసభలు**

**కీసర, మార్చి 20 (జనంసాక్షి) :** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా జర్నలిస్టుల సమస్యలపై పోరాటం చేసేది టిడబ్ల్యూజేఎఫ్ ఒక్క సంఘమేనని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బసవ పున్నయ్య అన్నారు. మంగళవారం జరిగిన మేడ్చల్ – మల్కాజ్గిరి జిల్లా టిడబ్ల్యూజేఎఫ్ కార్యవర్గ సమావేశానికి ఆయన, మేడ్చల్ జిల్లా ఇన్చార్జి ఎస్.కె.సలీమా తో కలిసి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మీడియా రంగంలో పనిచేస్తున్న ప్రతి జర్నలిస్టుకి అక్రిడేషన్లతో నిమిత్తం లేకుండా ప్రతి ఒక్కరిని గుర్తించాలని ఆయన డిమాండ్ చేశారు. ఇండ్ల స్థలాలు, హెల్త్ కార్డులు, సంక్షేమ పథకాలు వర్తింపచేయాలని ఆయన కోరారు. రాష్ట్రంలో టిడబ్ల్యూ జెఎఫ్ కు ప్రత్యేక గుర్తింపు ఉందని, ఇతర యూనియన్లను వ్యక్తుల పేరుతో రాజకీయ నాయకులు గుర్తుపడతారని అన్నారు. మేడ్చల్-మల్కాజ్గిరి జిల్లాలో సంఘాన్ని అగ్ర భాగాన నిలపాలని కోరారు. మేడ్చల్ జిల్లా ఇన్చార్జి, రాష్ట్ర కార్యదర్శి ఎస్.కె.సలీమా మాట్లాడుతూ.. మేడ్చల్ జిల్లాలో



ఎటువంటి ఆటుపోట్లు వచ్చిన నిలబడి తట్టుకునే బలమైన సంఘం మనదేనని తెలిపారు. జిల్లాలో ఉన్నటువంటి ఐదు నియోజకవర్గాల్లోనూ నియోజకవర్గ కమిటీలు వేసి నిర్మాణాత్మకంగా ముందుకు సాగాలి అని పిలుపునిచ్చారు. మే 19వ తేదీన మేడ్చల్ జిల్లా మూడవ మహాసభలను ఘనంగా నిర్వహించాలని సూచించారు. టిడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర కార్యదర్శి తన్నీరు శ్రీనివాస్ మాట్లాడుతూ.. వ్యక్తుల కన్నా సంఘం ఎంతో ప్రాధాన్యత కలిగిందని, ఎప్పటికైనా సంఘం కార్యక్రమాలతో ముందుకు సాగాలని అన్నారు. ప్రతి నియోజకవర్గంలో సంఘాన్ని బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. జిల్లా కార్యదర్శి సి.కళ్యాణ్ గత కార్యక్రమాలను వివరించారు. జిల్లా కోశాధికారి బెల్ది అశోక్ మాట్లాడుతూ.. భవిష్యత్తులో మనం నిర్వహించే కార్యక్రమాలను విజయవంతంగా చేయాలని కోరారు. మే 19వ తేదీన తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టిడబ్ల్యూజేఎఫ్) మేడ్చల్ జిల్లా 3వ మహాసభలు నిర్వహించాలని టిడబ్ల్యూజేఎఫ్ మేడ్చల్ జిల్లా కమిటీ తీర్మానించింది. నేషనల్ కౌన్సిల్ సభ్యులు ఎంపల్లి పద్మా రెడ్డి అధ్యక్షతన టిడబ్ల్యూజేఎఫ్ జిల్లా కార్యవర్గ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గుమ్మడి హరిప్రసాద్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు యావాపురం రవి, పటేల్ నరసింహ, మేడ్చల్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు యాట రాజు, జి.రోజా రాణి, కార్యవర్గ సభ్యులు,జి. అశోక్, శేఖర్, దొమ్మాటి కిరణ్ కుమార్, రామచంద్ర మూర్తి, నరేష్, వెంకటాపురం రవి, మమత పాల్గొన్నారు.



## శ్రీభవాని, పోచమ్మల విగ్రహ ప్రతిష్ఠ



**మొయినాబాద్ (జనంసాక్షి) :** మొయినాబాద్ మండలం చిన్న షాపూర్ గ్రామంలో శ్రీ భవాని మాత ,పోచమ్మ మాత విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవంనకు ముఖ్య అతిథిగా హాజరైన చేవెళ్ల అసెంబ్లీ ఇంచార్జీ శ్రీ పామేన భీమ్ భరత్. అనంతరం వీరితో పాటు చేవెళ్ళ నియోజక వర్గం యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పెంట రెడ్డి , కాసరం మాజీ సర్పంచ్ చిన్నయ్య, శాబాద్ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బాల కృష్ణ రెడ్డి, చేవెళ్ళ నియోజక వర్గ యూత్ కాంగ్రెస్ కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ చల్ల సంతోష్ రెడ్డి, చేవెళ్ళ యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ఉపేందర్ రెడ్డి, నవాబు పేట మండల వర్కింగ్ ప్రెసిడెంట్ కొండల్ యాదవ్, మండల నాయకులు సాయి కుమార్, మహేందర్ రెడ్డి మరియు మండల సీనియర్ నాయకులు కార్యకర్తలు అభిమానులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా జరిగిన గుజ్జుక నర్మద పరుశురాం వేడుకలు

**కార్యకర్తలు,అభిమానుల శుభాకాంక్షలు వెల్లువ**

**కీసర, మార్చి 20, (జనంసాక్షి) :** వివాహ వార్షికోత్సవ వేడుకలు పురస్కరించుకొని బడుగు బలహీన వర్గాల ఆశజ్యోతి, పేదల పెన్నిధి, ఆపదలో అక్క అంటే నేనున్నానంటూ, అదుకునే నైజం ఆ దంపతుల సొంతం. వారే దమ్మాయిగూడ పురపాలక సంఘం పరిధిలోని రాజీవ్ గృహకల్ప కాలనీ 2వ వార్డు కాంగ్రెస్ నాయకురాలు గుజ్జుక నర్మద పరుశురాం దంపతులు..వివాహ మహోత్సవ వేడుకలు కార్యకర్తలు అభిమనుల మధ్య ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీలో ప్రజా సేవే పరమావధిగా పని చేస్తూ, ముందంజలో దూసుకెళ్తున్న ప్రజా నాయకురాలు గుజ్జుక నర్మద పరుశురాం దంపతుల 15వ వివాహ మహోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు,అభిమానుల మాట్లాడుతూ.. ఆర్ జి కే కాలనీ అభివృద్ధికి ఎంతో పాటుపడ్డారని గుర్తు చేసుకొని, దంపతుల కృషి ఎంతో ఉందని కొనియాడారు. ఈ పుణ్య దంపతులు నిండు నూరేళ్ల జీవించి మరెన్నో పెళ్లిరోజు వేడుకలు జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ మంగళపూరి వెంకటేష్,





దమ్మాయిగూడ మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు ముప్పు రామరావు, కార్యనిర్వాహకుడు సామల శ్రీనివాస్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి ఏనుగు సంజీవ రెడ్డి, సీనియర్ నాయకులు గండి యాదగిరి గౌడ్, జిల్లా మహిళ ప్రధాన కార్యదర్శి మెరుగు సునీత, మహిళ ప్రధాన కార్యదర్శి ఈగ శ్వేత రాజు, యూత్ అధ్యక్షులు సుమేష్, కాంగ్రెస్ నాయకులు పోలు సంతోష్ గౌడ్, దిలీప్, మనుపాటి శ్రీనివాస్, రాజేష్, కాంగ్రెస్ పార్టీ మహిళ నేతలు, కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# ఈటలకు విషెస్ వెల్లువ

## ఘనంగా మాజీమంత్రి, బీజేపీ మల్కాజిగిరి ఎంపీ అభ్యర్థి పుట్టినరోజు వేడుకలు





**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మార్చి 20 (జనంసాక్షి) :**

మల్కాజిగిరి పార్లమెంటు నియోజకవర్గం బిజేపి మేనిఫెస్టోను మోదీ గ్యారంటీ, ఈటల ష్యురిటీ పేరుతో విడుదల చేసిన ఈటల రాజేందర్. మల్కాజిగిరి పార్లమెంట్ ఎన్నికల ప్రచార వివరాలు, భారతీయ జనతా పార్టీ పథకాలతో పొందుపరిచిన క్యూఆర్ కోడ్‌ను ఈటల రాజేందర్ పుట్టినరోజు సందర్భంగా శామీర్ పేట నివాసంలో ఏర్పాటు చేసిన కార్యక్రంలో మేనిఫెస్టో, క్యు.ఆర్ కోడ్ ను బుధవారం ఆయన విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో మల్కాజిగిరి పార్లమెంట్ కన్వీనర్ ఆర్కే శ్రీనివాస్ తో పాటు పలువురు బిజెపి నేతలు కార్యకర్తలు పాల్గొన్నారు.

**ఏడు అంశాలతో మేనిఫెస్టో విడుదల..**

మోదీ గ్యారంటీ, ఈటెల షూరిటీ పేరుతో కరపత్రం విడుదల. వికసిత మల్కాజ్గిరి, స్వచ్ఛ మల్కాజ్గిరి, స్కిల్డ్ మల్కాజ్గిరి, ఆరోగ్య– ఆయుష్మాన్ మల్కాజ్గిరి, ఆత్మ నిర్భర నారీశక్తి మల్కాజ్గిరి, డిజిటల్ మల్కాజిగిరి, మేక్ ఇన్ మల్కాజిగిరి పేరుతో మేనిఫెస్టో విడుదల చేశారు అనంతరం ఈటల రాజేందర్ మాట్లాడుతూ.. వేలాదిగా తరలివచ్చి నాకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన నాయకులకు, అభిమానులందరికీ ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. దేశవ్యాప్తంగా ఎన్నికల్లో భాగంగా ఎన్నికల శంఖారావంను మల్కాజిగిరిలో స్వయంగా భారత ప్రధానమంత్రి మోడీ ప్రారంభించారు. యావత్ తెలంగాణ మోది ఆలోచనతో 370 సీట్లకు పైగా బీజేపీ సొంతంగా గెలవాలనే నినాదన్ని నిజం చేయాలని.. దాంట్లో మల్కాజిగిరి కూడా ఉండాలని చెప్పి వారు సమర శంఖం పురించారు. తెలంగాణ ఉద్యమకారుడిగా నా చరిత్ర మీ కళ్ళ ముందు కదలాడుతుంది, ఏ అకుంఠిత దీక్ష కోసమైతే పోరాడేమో అదంతా మీ కళ్ళ ముందు ఉంది. తొలి ఆర్థిక మంత్రిగా, కరోనా సమయంలో ఆరోగ్య మంత్రిగా పనిచేసిన విషయం చూశారు. మల్కాజ్గిరిలో పార్లమెంట్ అభ్యర్థిగా నేను మీ ముందుకి వచ్చాను. ఇక్కడ బిగ్గెస్ట్ ఛాలెంజ్ నిరుద్యోగం. భారత ప్రభుత్వ సహకారంతో స్కిల్ డెవలప్మెంట్ సంస్థలతో మేక్ ఇన్ ఇండియా, మేడిన్ ఇండియా నినాదంతో ఈ నియోజకవర్గంలో ఉపాధి అవకాశాలు కల్పిస్తానని మాట ఇస్తున్నాను అన్నారు. హైదరాబాదులో పేదవారికి స్థలం కొనే భాగ్యం లేకుండా పోయింది. సొంత ఇంటి కలగానే మిగిలింది. కేంద్ర ప్రభుత్వం 2 లక్షల 37 వేల ఇల్లు మంజూరు చేసిన, వాటిని నిర్మించి పేదలకు పంచడంలో గత ప్రభుత్వం విఫలమైంది. పొట్ట చేత పట్టుకొని ఉపాధి కోసం హైదరాబాదుకు వచ్చిన పేదలతో సహా, ఇక్కడ ఉండేవారికి సొంత ఇంటి కల నెరవేర్చడంలో భారతీయ జనతా పార్టీ పార్లమెంటు అభ్యర్థిగా కృషి చేస్తాను అని హామీ ఇస్తున్నాను. వైద్యం మీద పెట్టే ఖర్చు అనుకోకుండా వచ్చి పడే పిడుగు లాంటిది. పేదవారికి వైద్య అవసరాల కోసం డబ్బులు లేక అప్పులు చేసి వైద్యం చేయించుకోవడం మనుషులను పోగొట్టుకోవడం జరుగుతుంది. ఆయుష్మాన్ భారత్, ఎయిమ్స్‌తో పాటు, వైద్య సౌకర్యాల కల్పనలో మరింత చేరువ చేసే ఏర్పాటు చేస్తానని ప్రజానీకానికి హామీ ఇస్తున్నాను. స్థానికంగా డ్రైనేజ్, రోడ్లు, ట్రాన్స్‌పోర్ట్ అస్తవ్యస్తంగా ఉన్నాయి. కేంద్రంలో మోడీ గారి సర్కారు ఉంది కాబట్టి దరఖాస్తు పెట్టి దండం పెట్టే అవసరం లేకుండా మీ బిడ్డగా వాటిని పరిష్కారం చేస్తాను హామీ ఇస్తున్నాను అన్నారు. మీ సందర్భంగా పార్టీ నియోజకవర్గ పరిధిలోని బిజెపి అగ్ర నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో హాజరై శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ నియోజకవర్గం ఏనుగు సుదర్శన్ రెడ్డి (వైఎస్ఆర్) మేడ్చల్ జిల్లా బిజెపి అధ్యక్షులు విక్రం రెడ్డి, సీనియర్ నాయకులు తిరుమల్ రెడ్డి, మర్రి మోహన్ రెడ్డి, కోలా బాలరాజు యాదవ్, ఏఎస్ రావు నగర్ డివిజన్ అధ్యక్షుడు రమేష్ యాదవ్ తదితరులు పెద్ద సంఖ్యలో హాజరై శుభాకాంక్షలు తెలిపారు.



**నాగారం మున్సిపల్ చైర్మన్ కౌకుట్ల చంద్రారెడ్డి..**

మాజీ మంత్రి, ఉద్యమ నాయకుడు, మల్కాజిగిరి పార్లమెంట్ నియోజకవర్గం బిజెపి పార్టీ అభ్యర్థి ఈటెల రాజేందర్ కి నాగారం మున్సిపల్ చైర్మన్ చంద్రారెడ్డి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. మేడ్చల్ నియోజకవర్గం బిజెపి కాంటెస్ట్ ఎమ్మెల్యే, ఘట్కేసర్ ఎంపీపీ ఏనుగు సుదర్శన్ రెడ్డి (వైఎస్ఆర్) రాజశేఖర్, మహేష్ యాదవ్, రవి, శ్రీనివాస్ రెడ్డి పలువురు ఈటెల రాజేందర్ కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.

**అక్కల సురేష్ కుమార్ ఆధ్వర్యంలో..**

ఈటల రాజేందర్ జన్మదిన సందర్భంగా నాగారం మున్సిపాలిటీ నుండి బిజెపి పార్టీ సీనియర్ నాయకులు అక్కల సురేష్ కుమార్, నక్క కిషోర్ గౌడ్, రాంగోని రాకేష్ గౌడ్, భాను ప్రకాష్ గౌడ్ తదితరులు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.



